క్లుప్తంగా

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ముదిగుబ్బ: మండల కేంద్రం ముదిగుబ్బలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి బుధవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగన్‌ను సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, నాయకులు చంద్రాయుడు, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్, లోకేశ్వర్‌రెడ్డి, కుళ్లాయప్ప, ఆనంద్, మీసేవ చంద్ర, సూర్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



మాట్లాడుతున్న వజ్ర భాస్కర్‌రెడ్డి

కదిరి అర్బన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనను నియమించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కసిరెడ్డి వజ్ర భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన కదిరిలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ధర్మవరం: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ కమిటీ రాష్ట్ర పర్యవేక్షణ అధికారి ప్రభ అన్నారు. బుధవారం ఆమె పట్టణంలోని యశోద కాన్సెప్ట్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు లైఫ్ స్కిల్స్, కాలుష్యం తదితర వాటిపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటితే భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ నాయక్, జిల్లా ఎన్‌జీసీ కోఆర్డినేటర్ అనిల్‌కుమార్, క్లస్టర్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎన్‌జీసీ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి పరామర్శ



చంద్రప్ప మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న కిషన్‌రెడ్డి

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం లింగప్పగారిపల్లిలో రైతు మోట చంద్రప్ప(45) మంగళవారం పాముకాటుతో మృతి చెందారు. బుధవారం రైతు కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు దుద్దుకుంట కిషన్‌రెడ్డి, సిద్ధరాంపురం సర్పంచ్ రమణయ్య తదితరులు పరామర్శించారు. చంద్రప్ప మృతికి సంతాపం తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో మాజీ ఎంపీపీ మల్లేష్, యువ నాయకుడు చంద్రబాబు తదితరులు ఉన్నారు.

ఇంటర్ పరీక్షలకు 70 మంది హాజరు

అమడగూరు: శీతిరెడ్డిపల్లి సమీపంలో జరుగుతున్న ఇంటర్మీడియెట్ పరీక్షలకు బుధవారం 70 మంది విద్యార్థులు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ ప్రభాకర్ పేర్కొన్నారు. సిట్టింగ్ స్క్వాడ్ అధికారుల పర్యవేక్షణలో పరీక్షలు జరిగినట్లు తెలిపారు.

నీటి ఎద్దడి తలెత్తనీయొద్దు



సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఓడీచెరువు : వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీపీ పర్వీన్‌బాను ఆదేశించారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులందరూ తొలి ప్రాధాన్యతగా నీటి సౌకర్యం కోసమే అధిక మొత్తం ఖర్చు చేయాలని కోరారు. విద్యుత్ సరఫరాలోని లోపాల వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని పలువురు ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీదేవి, ఎంపీడీఓ వరలక్ష్మి, తహసీల్దార్ ఖాజాబీ, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిదులు, అధికారులు పాల్గొన్నారు.

జగన్ చెప్పారంటే.. చేస్తారంతే





రామగిరి: వైఎస్సార్ చేయూత మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, కనగానపల్లి: వైఎస్సార్ చేయూత సంబరాల్లో పాల్గొన్న మహిళలు

- శ్రీశైలంలో నీరు ఉన్నంత వరకూ పేరూరు డ్యాంకు కృష్ణా జలాలు
- చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేశారు
- పరిటాల కుటుంబం దోచుకుని, దాచుకోవడానికే సరిపోయింది
- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రామగిరి: జగన్ ఏదైనా చెప్పారంటే.. చేసి తీరుతారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం రామగిరి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ చేయూత సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు పచ్చి అబద్ధాల కోరన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలను చూడకుండా అన్ని వర్గాలకు సమ న్యాయం చేశారని తెలిపారు. అయితే గత టీడీపీ ప్రభుత్వంలో పచ్చ నాయకులకే పింఛన్లు, ప్రభుత్వ పథకాలు అందాయని పేర్కొన్నారు. చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వానికి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి తేడాను మీరే గమనించాలని సూచించారు. పరిటాల కుటుంబం 25 ఏళ్లుగా మంత్రులు, ఎమ్మెల్యేలుగా ఉన్నా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. పేరూరు డ్యాంకు నీరు తీసుకురాకుండా దోచుకుని, దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. దీంతో అప్పట్లో ఈ ప్రాంతంలో చాలామంది రైతులు, ప్రజలు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే ముత్యాలమ్మ ఆలయాన్ని దేవదాయశాఖ పరిధిలోకి తెచ్చామన్నారు. రామగిరి బంగారు గనులు తెరిపించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే టెండర్లు పూర్తి చేసి, సర్వే పనులు పూర్తయ్యాయన్నారు. త్వరలోనే గనుల తవ్వకాలకు చర్యలు చేపడతామని 3,000 మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. రామగిరి, కనగానపల్లి మండలాల్లో సోలార్‌ప్లాంట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గంలో గార్మెంట్ తదితర పరిశ్రమను నెలకొల్పితే 15000 మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు. రామగిరి మండలంలో 3000 మందికి ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సొంత నిధులతో ఈ ప్రాంతం వారికి ఉచితంగా బోర్లు వేయించామన్నారు. పేరూరు డ్యాంకు కృష్ణా జలాలు తీసుకు రావడం జరిగిందన్నారు. అనంతరం రామగిరిలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన వ్యవసాయ గోడౌన్ ప్రారంభించారు. పోలేపల్లిలో సచివాలయం, ఆర్బీకె, హెల్త్‌సెంటర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మీనుగ నాగమ్మ, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ కక్రా హనుమంతరెడ్డి, సర్పంచులు మీనుగ నాగరాజు, రాజేష్, నరేంద్ర, చెన్నకేశవరెడ్డి, రామ్మూర్తి, ఓబిరెడ్డి, సిద్ధన్న, ముత్యాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాలప్ప, కో–ఆప్షన్ మెంబర్ ముజుబుర్, సింగల్ విండో ప్రెసిడెంట్ ముత్యాలు, నాయకులు నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, ఆదిరెడ్డి, బండారు అనిల్, జేష్ఠ్యరామయ్య, రాజశేఖర్‌రెడ్డి, రామాంజనేయులు, ఓబలేష్, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

చేయూతతో మహిళలకు ఉపాధి

కనగానపల్లి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల మహిళలకు ఉపాధి లభిస్తోందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో వైఎస్సార్ చేయూత సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళా సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో 50 వేల మందికి పింఛన్లు, 17 వేల మందికి ఇళ్ల మంజూరు చేయించామన్నారు. ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు సక్రమంగా కొనసాగాలంటే వైఎస్సార్ సీపీని తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్నారు. అనంతరం మహిళలకు వైఎస్సార్ చేయూత చెక్కు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, వైస్ ఎంపీపీలు పద్మావతి, నరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్, పలువురు ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, వైకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి



ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ఎలక్ట్రిక్ అండ్ ప్లంబింగ్ అసోసియేషన్ సభ్యుల కుటుంబాలు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ధర్మవరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పట్టణ ఎలక్ట్రిక్ అండ్ ప్లంబింగ్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి చేరిన అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దేవిరెడ్డి సురేంద్ర, రాజు, లతీఫ్, రసూల్, ఇస్మాయిల్, శ్రీనివాసులు, మాధవ, మహేష్, విశ్వనాథ్‌రెడ్డితో పాటు 70 కుటుంబాల వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ఎలక్ట్రిక్ అండ్ ప్లంబింగ్ అసోసియేషన్ సభ్యులకు 18 ఏళ్ల క్రితం ఇచ్చిన ఇంటి పట్టాలు వివాదంలో ఉండటంతో.. వాటి గురించి తెలుసుకుని సమస్యను పరిష్కరించి అండగా నిలిచామన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిస్థలంలో ఇల్లు కట్టుకోవాలన్నారు. అసంఘటిత రంగంలో పని చేసే ప్రతి కార్మికునికీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వారికి బీమాతో పాటు నవరత్నాల పథకాలతో లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు.

మేలును మరువం

తమ సంఘం ఆధ్వర్యంలోని కార్మికులకు 18 ఏళ్లుగా ఇంటి పట్టాలు అందకుండా కొందరు ఇబ్బందులకు గురి చేశారని ఎలక్ట్రిక్ అండ్ ప్లంబింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దేవిరెడ్డి సురేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను ఎమ్మెల్యే కేతిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగానే సానుకూలంగా స్పందించి పరిష్కరించారన్నారు. ఖరీదైన ఇంటిస్థలాన్ని తమకు దక్కేవిధంగా చేసిన కేతిరెడ్డి సాయాన్ని జన్మలో మరువబోమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు నీలూరి ప్రకాష్, నాయకులు బడన్నపల్లి కేశవరెడ్డి, రాజా, తొండమాల రవి, అమీర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీఎఫ్‌కు గుర్తింపు హర్షణీయం

సాక్షి, పుట్టపర్తి : వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడంపై ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ రమణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ సంఘానికి గుర్తింపు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్సీలు కల్పలతారెడ్డి, ఎంపీ రామచంద్రారెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి కూడా ధన్యవాదాలు తెలిపారు.

నేడు సచివాలయం, ఆర్బీకేల ప్రారంభం

బత్తలపల్లి: మండల కేంద్రమైన బత్తలపల్లిలోని పీహెచ్‌సీ సమీపంలో రూ.43 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం–2, రూ.17.50 లక్షలతో చేపట్టిన రైతు భరోసా కేంద్రాల నూతన భవనాలను గురువారం ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీఓ శివనాగప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రారంభోత్సవాలకు ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, సర్పంచ్ అక్కింకాశమ్మ హాజరవుతారన్నారు.

పోలింగ్ బూత్‌లు సిద్ధం చేసుకోవాలి

బత్తలపల్లి: మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని తహసీల్దార్ శివశంకర్‌నాయక్ తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌ల వద్ద సౌకర్యాలు కల్పించాలన్నారు. బీఎల్‌ఓలు తమ పరిధిలో ఓటరు చేర్పులు, మార్పులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఓటరు తొలగింపు ప్రక్రియలో జాగ్రత్తలు పాటించాలన్నారు. స్థానిక రాజకీయ నాయకులను కలుపుకొని వారి సలహాలు, సూచనలు తీసుకుని ముందుకెళ్లాలన్నారు.

వెటర్నరీ అసిస్టెంట్ల నియామకం

అమడగూరు: మండలంలోని గుండువారిపల్లి, తుమ్మల, పూలకుంటపల్లి, కసముద్రం సచివాలయాలకు వెటర్నరీ అసిస్టెంట్లను నియమించినట్లు ఎంపీడీఓ అశోక్‌కుమార్‌రెడ్డి బుధవారం తెలిపారు. వీరంతా ఏపీపీఎస్‌సీ ద్వారా పరీక్షలు రాసి వచ్చారన్నారు.

నేడు జల సంఘాలతో సమావేశం


అమడగూరు: వైకేపీ కార్యాలయంలో గురువారం గ్రామ జల సంఘాలతో సమావేశం నిర్వహించనున్నట్లు ఏపీఎం గోపాల్ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

నేడు గశికవారిపల్లిలో 'గడప గడపకూ'..

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం గశికవారిపల్లి సచివాలయ పరిధిలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందని ఎంపీపీ శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హాజరవుతారన్నారు.

పోలింగ్ బూత్‌ల్లో సౌకర్యాలపై ఆరా



కునుకుంట్లలో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ మణిమంజరి

తాడిమర్రి: మండలంలోని ఎన్నికల పోలింగ్ బూత్‌లను బుధవారం ఎంపీడీఓ మణిమంజరి, తహసీల్దార్ నజ్మాబాను తదితర మండల స్థాయి అధికారులు బుధవారం పరిశీలించి సౌకర్యాలపై ఆరా తీశారు. ఎంపీడీఓ బృందం మద్దులచెర్వు, కునుకుంట్ల మద్దులచెర్వు, కునుకుంట్ల, రామాపురం, చిల్లవారిపల్లి, దాడితోట, నాయనపల్లి, తురకవారిపల్లి, దాడితోట, చిల్లకొండయ్యపల్లి, పెద్దకోట్లలోను, తహసీల్దార్ బృందం తాడిమర్రి, నిడిగల్లు, నార్సింపల్లి గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించింది. సౌకర్యాలు పక్కాగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ రమాదేవి, పీఆర్ ఏఈ రవికుమార్, వీఆర్‌ఓలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

అక్కదేవతలకు పూజలు

పుట్టపర్తి టౌన్: పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని పెద్దకమ్మవారిపల్లి సమీపాన చింతతోపులో పోతలప్ప, చెన్నకేశవ, లింగమయ్య స్వాముల ఉత్సవాల్లో రెండో రోజు బుధవారం అక్కమ్మ దేవతలకు పూజలు నిర్వహించారు. ఉదయం మడుగు ఉత్సవంలో ఏడుగురు అక్కమ్మ దేవతల రూపంలో ఏడుగురు బాలికలకు చల్లని నీటిలో స్నానం చేయించి, అందంగా అలంకరించి, ఏడు చాటలతో పసుపు కుంకుమ, ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు వాయిద్యాలతో మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం పోతులప్ప దేవాలయం చుట్టూ ఎడ్ల బండ్ల ప్రదక్షణ నిర్వహించారు.

సోషల్ మీడియా నూతన కమిటీల నియామకం

కదిరి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కదిరి నియోజకవర్గంలో సోషల్ మీడియా నూతన కమిటీలను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా మహబూబ్‌ఖాన్, కో కన్వీనర్లుగా డి.గోవర్ధన్‌రెడ్డి, ఫాజిల్, షేక్ ఖాజా, మున్వర్‌ఖాన్, సూర్యశేఖర్‌రెడ్డి నియమితులయ్యారు.

- కదిరిటౌన్ సోషల్ మీడియా పట్టణ కన్వీనర్‌గా షానవాజ్, కో కన్వీనర్లుగా కె.నూర్‌మహమ్మద్, ఎస్.బాబా ఫక్రుద్దీన్, ఎ.అహ్మద్, మన్సూర్, బావాజీ నియమితులయ్యారు.
- తలుపుల మండల కన్వీనర్‌గా రెడ్డిబాషా, కో కన్వీనర్లుగా గజేంద్రరెడ్డి, జ్యోతి, రమణ, వరప్రసాద్, తేజరమణ నియమితులయ్యారు.
- కదిరి రూరల్ మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎం.అమరనాథరెడ్డి, కో కన్వీనర్లుగా ఎల్.నరసింహారెడ్డి, అశోక్‌రెడ్డి, బి.ఆంజనేయులు, హరిక్రిష్ణ నియమితులయ్యారు.
- ఎన్‌పీ కుంట మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా వి.సత్యపాల్‌రెడ్డి, కో కన్వీనర్‌గా డి.అక్బర్‌వలి నియమితులయ్యారు.
- తనకల్లు మండల వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కో కన్వీనర్లుగా కె.జనార్ధన్‌నాయుడు, కె.తాహీర్, కార్తికేయ, వి.చలపతి నియమితులయ్యారు.
- నల్లచెరువు మండల వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్‌గా దామోదర్‌రెడ్డి, కో కన్వీనర్లుగా ఎస్.ఫయాజ్, చిన్నరెడ్డెప్ప, వాల్మీకి అంజి, సానే అమరనాథరెడ్డి నియమితులయ్యారు.

క్రిస్టియన్ మైనార్టీల మద్దతు వైఎస్సార్‌సీపీకే

ఓడీచెరువు : పుట్టపర్తి నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం కొండకమర్లలో పాస్టర్ల సదస్సు జరిగింది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్లు పలు సమస్యలపై కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. క్రిస్టియన్ మైనార్టీల మద్దతు ఎప్పుడూ వైఎస్సార్‌సీపీకే ఉంటుందని పాస్టర్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

జీవామృతంతో సస్యరక్షణ

అమడగూరు: జీవామృతం పంటకు సస్యరక్షణగా ఉంటుందని వ్యవసాయాధికారి వెంకటరమణాచారి తెలిపారు. బుధవారం ఆయన సోలుకుంట్లలో జెడ్పీఎస్‌ఎఫ్ సిబ్బందితో కలసి జీవామృతం తయారీ, ఉపయోగించే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీవామృతాన్ని తయారీ చేసి మామిడితోటకు పిచికారీ చేయించారు. దీని వలన రైతులకు చేకూరే లబ్ధిని తెలియజేశారు.

ఆర్టీసీ కార్మికుల శ్రేయస్సుకు కృషి

పుట్టపర్తి టౌన్: ఆర్టీసీ కార్మికుల శ్రేయస్సుకు నేషనల్ మజ్దూర్ యూనియన్ కృషి చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తిలోని సాయి ఆరామంలో యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడుగురు ఎన్ఎంయూలో చేరారు. నాయకులు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులు జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. కార్యక్రమంలో జోనల్ సెక్రటరీ శ్రీరాంనాయక్, రీజనల్ నాయకులు షబ్బీర్, డిపో చైర్మన్ గుంగులయ్య, కేశప్ప, అప్పిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, శివారెడ్డి, రవితేజ, శ్రీనివాసులు, గయాజ్, హరి, శ్రీనివాసులు, లక్ష్మీపతి, రాజేశ్వరమ్మ, రాజయ్య, బాబుప్రసాద్, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లు అరికట్టండి

కొత్తచెరువు: ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థుల నుంచి అక్రమ వసూళ్లు చేపట్టకుండా అరికట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ లాజర్‌కు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. నాయకులు మాట్లాడుతూ పరీక్షలు పాస్ అయ్యేందుకు సహకరిస్తామని ఒక్కో విద్యార్థి నుంచి రూ.12 వేల నుంచి రూ.15 వేల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నాగార్జున, బాబావలి, బాబ్జన్, వీరేష్, హర్షకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వికృత చేష్టలపై ఆగ్రహజ్వాలలు



కదిరిలో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న మక్బూల్ అహ్మద్, పూల శ్రీనివాసరెడ్డి, వజ్ర భాస్కర్‌రెడ్డి తదితరులు

- ట్రోల్స్‌తోనే గీతాంజలి ఆత్మహత్య
- సోషల్ మీడియా మూకలపై పెల్లుబుకిన నిరసన

ధర్మవరం/ కదిరి టౌన్/ గాండ్లపెంట: తెలుగుదేశం పార్టీ నేతలు, ఐటీడీపీ సోషల్ మీడియా మూకల ట్రోల్స్ దాష్టీకానికి తెనాలికి చెందిన గీతాంజలి మహిళ బలవడంపై జిల్లాలో ఆగ్రహజ్వాలలు ఎగసిపడ్డాయి. భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తూ సాగించిన 'అసభ్య' దమనకాండతో మానసికంగా హత్య చేశారని కన్నెర్ర చేశారు. విద్యార్థి, రాజకీయ, వివిధ వర్గాల వారి నుంచి నిరసనలు పెల్లుబికాయి.

దోషులను కఠినంగా శిక్షించాలి

ప్రభుత్వ పథకాల వల్ల కలిగిన లబ్ధిని వ్యక్తపరచిన తెనాలికి చెందిన గీతాంజలిని సోషల్ మీడియా వేదికగా ట్రోల్స్ ద్వారా మానసికంగా హింసించి, మృతికి కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు డిమాండ్ చేశారు. గీతాంజలి మృతికి కారకులైన వారిని శిక్షించాలని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని వైఎస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో బుధవారం ధర్మవరంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షుడు వినయ్‌తేజ్‌గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి అమర్‌నాథ్‌రెడ్డి, రెడ్డివారి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో తనకు వివిధ పథకాల ద్వారా మేలు జరిగిందని గీతాంజలి చెప్పడాన్ని ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేకపోయాయన్నారు. ఐటీడీపీ సోషల్ మీడియా మూకల వేధింపులు భరించలేక గీతాంజలి అర్ధంతరంగా తనువు చాలించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజారెడ్డి, అశోక్, విజయ్, జయసింహ, విష్ణు పాల్గొన్నారు.

గీతాంజలి కుటుంబానికి అండగా ఉంటాం

సోషల్ మీడియా మూకల వేధింపులకు బలైన గీతాంజలి కుటుంబానికి ప్రభుత్వంతో పాటు తాము, రాష్ట్ర ప్రజలు అండగా ఉంటామని వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ తెలిపారు. బుధవారం కదిరి పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించి.. గీతాంజలి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో నివాళులర్పించారు. మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ గీతాంజలి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు పరికి సాదిక్, సాదత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ట్రోలింగ్‌తో ఊపిరి తీశారు

సంక్షేమ పథకాల ద్వారా తనకు జరిగిన లబ్ధిని గీతాంజలి వివరిస్తూ మీడియా ముందు ఆనందం పంచుకోవడం సహించలేక ఐటీడీపీ–జనసేన సోషల్ మీడియా సభ్యులకు అసభ్యకరంగా ట్రోల్ చేసి ఆమె ఊపిరి తీశారని వైఎస్సార్‌సీపీ నాయకులు మండిపడ్డారు. బుధవారం గాండ్లపెంటలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఫయాజ్ అలీ, బీసీ డైరెక్టర్ నరసింహగౌడ్, మార్కెట్ డైరెక్టర్ పుల్లారెడ్డి, తదితర నాయకులు మీడియాతో మాట్లాడారు. గీతాంజలి మృతికి టీడీపీ–జనసేన బాధ్యత వహించాలన్నారు.



ధర్మవరంలో కొవ్వొత్తులతో ర్యాలీ

సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి

తనకల్లు/ తలుపుల: గ్రామస్వరాజ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి అన్నారు. పల్లె ముంగిటకే ప్రభుత్వ సేవలను తీసుకొచ్చారన్నారు. తనకల్లు మండలం కొర్తికోట, కొక్కంటి, చీకటిమానిపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, వెల్‌నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రాల భవనాలను బుధవారం ఆయన ప్రారంభించారు. అంతకుముందు కొక్కంటిలో రూ.80 లక్షలతో వేసిన సీసీ రోడ్డు, డీ.చెక్కవారిపల్లిలో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే తలుపులలో సచివాలయం–3, రైతు భరోసా కేంద్రాన్ని సర్పంచ్ శ్రీలత, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు గిరిదర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి ప్రారంభించి, శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా ఏపీలో గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి సీఎం జగన్ అందరి మన్ననలు పొందారన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతులకు ఎంతగానో అండగా నిలిచాయని పేర్కొన్నారు. తనకల్లు మండలంలో జరిగిన కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఏఓ శ్రీహరినాయక్, ఈఓఆర్డీ ఆనందయ్య, సర్పంచ్ రామాంజులమ్మ, ఎంపీటీసీ మాధవరెడ్డి, నాయకులు శ్రీనివాసులునాయుడు, వెంకటరెడ్డి, నాగభూషణరెడ్డి, రామమోహన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తలుపుల మండలంలో జరిగిన కార్యక్రమంలోఎంపీపీ రఫినాయక్, అగ్రిబోర్డు చైర్మన్ చెన్నకృష్ణారెడ్డి, ఎంపీడీఓ మహబూబ్ ఖాన్, ఏఓ షాదాబ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, మాజీ సర్పంచ్‌లు పురుషోత్తంరెడ్డి, కృష్ణారెడ్డి, నాయకులు రాజగోపాల్‌రెడ్డి, దివాన్‌వలి, ఫణికుమార్‌రెడ్డి, లోకనాథరెడ్డి, వెంకటపతినాయుడు, రఘురాములు తదితరులు పాల్గొన్నారు.

అదనపు తరగతి గదుల ప్రారంభం

నల్లచెరువు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో రూ.1.31 కోట్లతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే సిద్దారెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ ఆదిమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు సానే హరినాథరెడ్డి, ఆకుల శ్రీనివాసులు, స్కూల్ కమిటీ చైర్మన్ హరి, హెచ్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి సీఎం చేసుకుందాం



మక్బూల్ అహ్మద్‌ను సత్కరిస్తున్న నాయకులు

నల్లచెరువు: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కదిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని బాలేపల్లి ఎగువ తండా, దిగువ తండా, పోలేవాండ్లపల్లి, రాజమొల్లపల్లి, తండాలో సమన్వయకర్త ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎంపీటీసీ మాధవీలత, సర్పంచ్ సోనాలమ్మ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి గడపకూ తిరిగి జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. టీడీపీ నేతలు సూపర్ సిక్స్ అంటూ హామీలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారనారు. తెనాలిలో ఐటీడీపీ కార్యకర్తల దాష్టీకానికి గీతాంజలి అనే మహిళ బలైందని, ఆమె మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనావాసరెడ్డి, నాయకులు వజ్రభాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లోకేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ అనిత, బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, కన్వీనర్ బట్టి హైదర్‌వలి, సింగిల్‌విండో అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్‌రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్‌రెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, మైనార్టీ విభాగం కార్యదర్శి నజీర్, నాయకులు రమణారెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగభూషణ, హైటెక్ రమణ నాయక్, శ్రీకంఠరెడ్డి, అంజనప్ప నాయక్, మధు సూధన్‌రెడ్డి, రమేష్ నాయక్, బాలక్రిష్ణ నాయక్, బి.రమేష్‌నాయక్, గోవిందు నాయక్, రవీంద్ర నాయక్, ఖాసీం పాల్గొన్నారు.